

# కల్లేటివంక

■ గోపిని కరుణాకర్
■ చిత్రాలు: నర్సిం

మొలకల పున్నమినాటి రాత్తిరి చెంచులు కల్లేటమ్మకు కొలుసు పెట్టినారు. చింత మొద్దులు రగులుకొన్నేయి. మంట చిటపటా చిటపటా నాలికలు కోస్తావుండాది. మొగోళ్ళు మంటనుట్టకారం అడుగులో అడుగేస్తా పిల్లన గట్టెలు ఊదతావుండారు. దిక్కులు దొని పలకతావుండాయి. ఏడేడు లోకాలు ఉగ్రమొచ్చి నట్టు వూగతావుండాయి. నననన్నగా గుడిసెల మింద ఎన్నెల కురస్తావుండాది. కరెంటు దీపాలు గుడ్డికన్ను పెట్టుకోని మినుకు మినుకుమంటా వుండాయి. గుడిసెలు పసుప్పచ్చని గుమ్మడి పూలను పూసినాయి.

గూడేనికి మద్దిలో ఎదురుబొంగుల పందిరేసి నారు. ఆ పందిరికి గండ దీపవు కుండ ఏలాడతా వుండాది. కుండ గాలికి వూగతావుంటే చుక్క లాకాశం వూగినట్టుండాది. ఎన్నెట్లో తడస్తా చెంచు మిట్ట కేళి ఇలానంగా వుండాది. ముసలీముతకా అరుగుల మింద కుచ్చోని ఏడిక చూస్తావుండారు.

చెంచవ్వ దుక్కంగా కొలుసు పాటను నెత్తుకొనింది.

ఆయవ్వ బిత్తలతో వుండాది. జుట్టు మర్రి ఊడలు వురులు తిరిగినట్టు ముడులు కట్టుండాది. వొళ్ళంతా ముగ్గులేసినట్టు పచ్చపొడిపించుకొనింది. నడుము వంగి కొర్రొడ్డినట్టుండాది. తేనిటీగలు మూగినట్టు చెంచవ్వ ముడ్డినుట్టకారం పిలకాయలు మూగినారు. ఆడంగులు ఆయవ్వ పక్కన కూచ్చోని కోగిలలు కూసినట్టు గొంతులు కలిపినారు. చెంచవ్వ దుత్తడు ఇప్పసారాయి తాగింది. మత్తెక్కిన వొళ్ళు వూగతావుండాది. తూగతావుండాది. కండ్లలల్లో కన్నీటి కుండలు పగిలినాయి. గొంతు దుక్కంతో వొణకతావుండాది. బోరోమని వాన కురిసినట్టు ఎలుగెత్తి పాడతావుండాది.

ఏ నూరిడిలో దాగినావు కల్లేటి
ఏ నుక్కల్లో దాగినావు కల్లేటి
ఏ కొండల్లో ఏ కోనల్లో దాగినావు కల్లేటి
ఏ మోడాల్లో ఏ మెరుపుల్లో దాగినావు కల్లేటి
ఒగమాటైనా చెప్పకుండా
ఏ దావన, ఏ దొంకలో పోయినావు కల్లేటి
ఏ ఇనికలో ఇమిరినావు కల్లేటి
ఏ నెర్రెల్లో ఇంకినావు కల్లేటి
పిల్లనగట్టె ఊదితే
మోడం వాలితే, నల్లంగా గాలి ఈస్తే
మెరుపు మెరిస్తే, వురుము వురిమితే
గలగలా గజ్జెలు మోగించుకొంటా
గుండ్ల మింద గొర్రిపిల్ల మాదిరి ఎగిరెగిరి
దూకతా వస్తావు కల్లేటి
నెమిలి మాదిరి పురివిప్పి ఆడతావస్తావు కల్లేటి
అలల మింద గండదీపవు కుండల్ని పంపతావు
కల్లేటి
మా అడవుల్లో ఎన్నెలై కురుస్తావు కల్లేటి
ఏ నుక్కల్లో దాగినావు కల్లేటి
ఏ నూరిడిలో దాగినావు కల్లేటి
ఏ మోడాల్లో ఏ మెరుపుల్లో దాగినావు కల్లేటి
ఏ కొండల్లో ఏ కోనల్లో దాగినావు కల్లేటి
కొత్త సెరువు కట్ట కింద
మోకాలు లోతు బురద మడిలో దిగి
నాట్లు వేస్తిమి కల్లేటి
కలుపులు తీస్తిమి కల్లేటి
గొంతులు కలిపి పాటలు పాడితిమి కల్లేటి
కానగ చెట్టు కింద కూచ్చోని
నువ్వు నాకు తమలపాకిస్తివే కల్లేటి
నీకు నేను నున్నం పెడితినే కల్లేటి
వక్కాకు నమిలితే నోరు పండెగదా కల్లేటి
నువ్వు అడుగు పెట్టిన తావన బతుకు
పండెగదా కల్లేటి
ఏ నూరిడిలో దాగినావు కల్లేటి
ఏ నుక్కల్లో దాగినావు కల్లేటి
ఏ కొండల్లో ఏ కోనల్లో దాగినావు కల్లేటి
ఏ మోడాల్లో ఏ మెరుపుల్లో దాగినావు కల్లేటి
పున్నమి ఎన్నెట్లో కొలుసు పెట్టినాము కల్లేటి
పేరు పెట్టి పిలస్తావుండాము కల్లేటి
గలగలా గజ్జెలు మోగించుకొంటా వస్తావా
కల్లేటి
నెర్రెలు సీలిన మా బతుకుల్లో కొర్రొడ్డిపో
కల్లేటి
ఏ నుక్కల్లో దాగినావు కల్లేటి
ఏ నూరిడిలో దాగినావు కల్లేటి
ఏ మోడాల్లో ఏ మెరుపుల్లో దాగినావు కల్లేటి
ఏ కొండల్లో ఏ కోనల్లో దాగినావు కల్లేటి

చెంచవ్వ గొంతులో దుక్కం తుంపర

కురిసింది. ఆయవ్వ ఏడిసినప్పుడు పిలకాయలు గూడా బోరోమని ఏడిసినారు. చెంచులకు కొలుసు పాటంటే పాణం. వాళ్ళ చేతిలోని విల్లంబు. అడివిలో మేకలు మేపుకుంటానో, జివ్వి గడ్డలు తవ్వుకుంటానో, చిటారు కొమ్మ పైకెక్కి తేనెతుట్టెను పిండుకుంటానో ఈ పాటను పాడుకుంటా వుంటారు. తల్లి బిడ్డకు పాలిస్తా కొలుసుపాట పాడతావుంటింది. పిలగాడు రొమ్ము కుడవడం మాని, ఆలకిస్తా తల్లిపాడే పాటను గొంతు తడుపుకుంటాడు.

*　　　*　　　*

చెంచవ్వకు పిలకాయలంటే శానా ఇష్టం. వాళ్ళకు తేనె ఇస్తాది. అడివిపొండ్లు కోసిస్తాది. వాళ్ళకు సీతాకోక చిలకల్ని పట్టిఇస్తాది. కతలు చెప్తాది. వాళ్ళతో కలిసి వాగుల్లో, వంకల్లో ఈతలు కొడతాది. పిలకాయలను అడివంతా తిప్పతాది. వాళ్ళతో ఆడతాది, పాడతాది. చిన్నప్పటి నుండి ఆయవ్వకు అడివంటే శానా ఇష్టం. అడివంతా 'ఒయ్యి ఒయ్యి ఒయ్యో' అని అరస్తా, చిలకలకు మాటలు నేర్పిస్తా, కుందేండ్లతో ఆడుకుంటా పెరిగి పెద్దదయింది. పనీ పాటా లేకుండా పొద్దస్తమానం అడివిలో తిరిగే ఆయవ్వను అందరూ చెంచీత అని పిలిచేటోళ్ళు.

ఒగ రోజు పోతులపాళెం పాలేగాడు బలగాన్ని వెంట పెట్టుకుని గుర్రాల మింద అడివికి వేటకొచ్చినాడు. తుపాకీతో జింకపిల్లను కొట్టబోయిన పాలేగాడి కండ్లల్లో చెంచీత పడింది. వేట చాలించి చెంచీత వెంట పడినాడు పాలేగాడు. పడిసి చెంచీత చెయ్యి పట్టుకున్నేడు. జింకపిల్ల మాదిరి గడగడా వణికింది.

"ఓ చిన్నదానా! నిన్ను చూసిన రెప్పపాటునే నీ మింద మనసైంది. పంచ బూతాల సాచ్చిగా నిన్ను ఇప్పుడే మనువాడతాను" అని కౌగిట్లోకి తీసుకొన్నేడు.

పాలేగాడి చేతుల్లో నుండి విడిపించుకుని దూరంగా పొయ్యి నిలబడింది.

"మీరు దొరలు, మేము అడివిలో ఆకులు అలములు తిని బతికే చెంచులము. మీతో మాకు మనువు కుదరదు. నేను ఈ అడివిని ఇష్టపడతావుండాను. ఈ అడివినే మనువాడతాను" అని చెప్పింది చెంచీత.

పాలేగాడు పగలబడి నగినాడు.

"పిచ్చిదానిలా వుండావే, ఎవురన్నా అడివిని మనువాడతారా? అది సాద్దిమా. నన్ను మనువాడినావంటే నిన్ను పట్టపు దొరసానిని చేస్తాను" అని ఆశ పెట్టినాడు. అయినా, చెంచీత లొంగలేదు. శానసేపు మంచిగా చెప్పి చూసినాడు. చెంచీత వొప్పుకోలేదు. పాలేగాడికి కోపమొచ్చింది.

"చెరుకా బెల్లం పెట్టు అంటే పెట్టదే చిన్నదానా! గానుగలో పెట్టి రసం తియ్యాలి, పాకం పట్టాలి, ముద్దలు చెయ్యాలి. ఈ పొద్దు నిన్ను ఆ దేవుడు గూడా రక్షించలేడు" అని పులిమాదిర్తో చెంచీత మీదకు దూకబొయినాడు. చెంచీత వొంటి మింద వుండే గుడ్డలను ఇప్పేసి బిత్తలతో (నగ్నంగా) నిలబడింది. పాలేగాడు నిశ్చలకపొయినాడు.

"నీకు నా వొంటి మిందుండే ఈ అనవాళ్ళు కావాలి గదా, వీటిని నువ్వు పొందకుండా చేస్తాను" అని ముసలితనాన్ని వొంటి మిందకు తెచ్చుకునింది.

చెంచీత పండుబారి వన్నె తగ్గింది. జుట్టు తెల్లబడి పొయింది. రొమ్ములు ఎండిపొయినాయి. వొళ్ళు ముడతలు పడింది. పాలేగాడికి గడగడా కాళ్ళు చేతులు వణికినాయి. ఎగిరి గుర్రమెక్కి వెనక్కు తిరిగి చూడకుండా యలబారిపొయినాడు. ఆ పొద్దుట్నుంచి చెంచీత చెంచవ్వయింది. వొంటి మింద గుడ్డ కట్టింది లేదు. బిత్తలతోనే వుంటాది. తలకు నూనె రాసింది లేదు. చిక్కు తీసింది లేదు. అడివిని మనువాడింది. అడివిలోనే తిరగతా వుంటింది.

*　　　*　　　*

మంట చిటపటా చిటపటా నాలికలు కోస్తా వుండాది. అడుగులో అడుగేస్తా ఆడతావుండారు. పదం మింద పదమేస్తా పిల్లనగ్రోవులు ఊదతా వుండారు. కొండలూ, కోనలూ కిలారిస్తావుండాయి.

చెంచవ్వ పాట పాడి వూపిరి కూడా తీసుకోలేదు. పిలకాయలు ఆయవ్వ చేతులు పట్టుకోని ఊపతా, "అవా, కల్లేటమ్మ కత చెప్పవా... కల్లేటమ్మ కత చెప్పవా..." అని అడిగినారు.

"చెపతాను ఉండండ్రా... పిల్లగొద్దెల్లారా! వూపిరి తీసుకోని" అనింది చెంచవ్వ.

ఆయవ్వ కల్లేటమ్మ కతను వాళ్ళకు ఎన్నిసార్లు చెప్పిందో! అయినా, వాళ్ళకు తనివి తీరదు. చెంచవ్వ కనిపించినప్పుడల్లా ఎంతో ఇష్టంగా ఆ కతనే చెప్పించుకుంటారు.

చెంచవ్వ బలే కుశాలగా కతనెత్తుకునింది.

"అనగనగనగా కల్లేటమ్మనే వంక. అద్దో ఆడ కనిపించే పాలకొండల్లో పుట్టింది. పేటుల మింద నుండి 'హో' అంటా జరిదూకింది. కొండకోనల్లో గలగలా పారింది. కల్లేటమ్మకు నలుగురు చెల్లెల్లు– బూమమ్మా, ఆకాశమ్మా, గాలెమ్మ, నిప్పమ్మా. పున్నమినాటి రాత్తిరి అక్కచెల్లెల్లు నెలకోనలో కలుసుకుంటారు. ఒకరి కష్టసుఖాలు ఒకరు చెప్పుకుంటారు. ఒగరి మింద ఒగరు నీళ్ళు జల్లుకుంటా కిలకిలా గలగలా నగతా మడుగులో ఈతలాడతారు. వాళ్ళను అక్క దేవతలని గూడా అంటారు. వాళ్ళు ఈతలాడేది అక్కదేవతల మడుగు. ఆ మడుగులోనే కల్లేటమ్మ పాణం పోసుకునింది."

సమస్త ప్రెపంచాన్ని మొక్కబోనికుండా అక్క దేవతలే కాపాడతావుండారు. అక్కచెల్లెల్లలో అందరికంటే చిన్నది ఆకాశమ్మ. ఆయమ్మ రాత్తిరిపూట గండదీవపు కుండను నెత్తిన పెట్టుకుని తిరగతావుంటింది. ప్రతి పున్నమినాడు గండదీవపు కుండను ఎలిగించి ఆకాశమ్మ నెత్తికి ఎత్తుతుంది కల్లేటమ్మ. ఆ రాత్తిరి ఎన్నెల చిక్కంగా కురస్తావుంటింది. గాలెమ్మ నల్లగా వీస్తే, ఆకాశమ్మ వలవలా వానై కురిస్తింది. అప్పుడు కల్లేటమ్మ అలల పురులిప్పి కాళ్ళకు నీటి గజ్జెలు కట్టుకొని గలగలా ఆడితింది. బూమమ్మ వరికంకులేసి పచ్చపచ్చగా తల వూపితింది. నిప్పమ్మ ఎచ్చయెచ్చగా నలిమంట ఏస్తాది."

ఒగ రోజు పచ్చని పచ్చిక బీళ్ళల్లో కొర్రాకు (ఇంద్రధనుస్సు) చినుకుల ఉయ్యాల కట్టుకోని బలే కుశాలగా ఊగతావున్నింది కల్లేటమ్మ. ఆ దావన పగిడిదొర గుర్రమేసుకోని పోతావున్నేడు. కల్లేటమ్మను చూసి ఆగినాడు. దొరను చూసి గుబుక్కున ఉయ్యాల దిగింది. దొరకు కల్లేటమ్మ మింద మనసైంది. గుర్రం దిగి దెగ్గిరికి వచ్చినాడు.

"ఏ ఊరు చిన్నదానా నీది? నీ పేరేమి" అని అడిగినాడు పగిడిదొర.

"నేను ఆ పాలకొండ మింద పుట్టినాను. నా పేరు కల్లేటి" అని చెప్పింది కల్లేటమ్మ.

"ఎక్కడ పుడితే ఏముండాది? ఒగని పంచకు చేరాల్సిందే గదా! నన్ను పగిడిదొర అంటారు. నేను పోతుపాళెం దొరవారిని. నన్ను మనువాడతావా" అని అడిగినాడు.

మనువనే మాటకు కల్లేటమ్మ వొళ్ళంతా పల పలా పూలు రాలినాయి. తలెత్తి పగిడిదొరను చూసి చూడకనే రెప్పలు సిగ్గుతో వాలిపొయినాయి. పగిడి దొర చెయ్యి పట్టుకున్నేడు. వొంట్లో మెరుపు మెరిసింది. కౌగిట్లోకి తీసుకోని చెంపకు చెంప ఆనించి, "అయితే, పెండ్లి చేసుకుందామా" అని అడిగినాడు.

"నిన్ను పెండ్లి చేసుకోవాలంటే నువ్వు నాకు ఒగ మాట ఇవ్వాలి."

"మాటే గదా... చేతిలో చెయ్యేసి ఇస్తాను. ఏమి కావాలో చెప్పు? నువ్వు కావాలంటే నా పాణమైనా నీకు ఇస్తాను." వెనక్కు జరిగి వొరలో నుండి కత్తిని తీసి అన్నేడు పగిడిదొర.

"నేను పున్నమినాడు గండదీవపు కుండను ఎత్తుకొని అడివికిపోతాను. ఎక్కడికి? ఏమి? ఎందుకు? అని నన్ను అడగకూడదు. అడగనని మాట ఇస్తే నిన్ను మనువాడతాను" అనింది.

"ఓసి ఇంతేగదా! నిన్ను అడగను గాక అడగను" అని చేతిలో చెయ్యేసినాడు.

"మాట ఇచ్చినట్టుగాదు, గొంతుమింద కత్తిపెట్టినా మాట మింద నిలబడాలి" అనింది కల్లేటమ్మ.

"నేను పగిడిదొరను. నాది మాటంటే మాటే" అన్నేడు. అట్లా కల్లేటమ్మకు మాట ఇచ్చినాడు పగిడిదొర. బలపచ్చపూలను దండగా గుచ్చి కల్లేటమ్మ మెడలో వేసి మనువాడినాడు. వంకలోకి దిగి పాయలుపాయలుగా తోసి నీటిగజ్జెలు తీసుకొని కాళ్ళకు కట్టుకునింది. గలగలా గజ్జెలు మోగించుకుంటా గుర్రమెక్కింది కల్లేటమ్మ. ఆయమ్మ అడుగు పెట్టినప్పట్నుంచి ఆ రాజ్జెంలో కరువనేది లేకుండా పొయింది. పగిడిదొర ఇంట్లో సిరులు కురిసినాయి. నీటి గజ్జెలు మోగిస్తా గలగలా దేవిడి అంతా తిరగతావుండేది కల్లేటమ్మ.

పున్నమినాడు మాత్తరం ఉగ్రమొచ్చినట్టుండేది. ఎవుర్ని పలకరించేది గాదు. వొళ్ళంతా పసుపు పూసుకొని తలకు నీళ్ళు పోసుకొనేది. అరచెయంత బొట్టుపెట్టుకొనేది. ఎంతో వోపిగ్గా జుట్టు చిక్కుతీసుకొనేది. చిక్కంగా కండ్లకు కాటిక దిద్దేది. జడలో తంగేడి పూలను ముడుసుకొనేది. గండదీవపు కుండను నెత్తిన పెట్టుకొని ఎన్నెట్లో నడుసుకుంటా అక్కదేవతల మడుగు చేరుకొనేది. ఆ రాత్తిరంతా అక్కచెల్లెల్లు కుశాలగా గడిపి పొద్దున్నే ఎవురి దావన వాళ్ళు యలబారిపొయ్యేటోళ్ళు. బళ్ళున తెల్లారేసరికి తిరిగొచ్చేది కల్లేటమ్మ.

ఇట్లా కొంత కాలం గడిసింది. పగిడిదొర ఎన్నాళ్ళని ఉగ్గపట్టుకోని వుంటాడు? దానికి తోడుగా ఆ రాజ్జెంలో కల్లేటమ్మ మింద లేనిపోనివి కైగట్టు కొనేవాళ్ళు. అడివిలో ఎవుర్నో మిండగాడ్ని మరిగిందనీ, వాని కోసరం పోతావుండాదనీ కతలు కతలుగా చెప్పుకొనేటోళ్ళు. ఆ మాటలు పగిడిదొర చెవిలో పడినాయి. అగ్గిలం మింద గుగ్గిలమైనాడు. మాట ఇచ్చినాడు కాబట్టి నోరు తెరిసి అడగలేక పొయినాడు. పగిడిదొరకు కల్లేటమ్మ పున్నమినాటి

**ప్రతి పున్నమినాడు గండదీవపు కుండను ఎలిగించి ఆకాశమ్మ నెత్తికి ఎత్తుతుంది కల్లేటమ్మ. గాలెమ్మ నల్లగా వీస్తే, ఆకాశమ్మ వలవలా వానై కురిస్తింది. అప్పుడు కల్లేటమ్మ అలల పురులిప్పి, కాళ్ళకు నీటి గజ్జెలు కట్టుకుని గలగలా ఆడితింది.**

రాత్తిరి ఎక్కడికి పోతిందో, ఏం చేస్తిందో తెలుసుకో వాలనిపించింది. ఒగ రోజు కల్లేటమ్మకు తెలీకుండా వెంటపడినాడు. మిండగాడ్ని మరిగుండేది నిజమైతే అక్కడ్నే నరికి పూడ్చి పెట్టిరావల్లని వేటకొడవల్ని చేతపట్టుకోని యలబారినాడు పగిడిదొర.

గలగలా నీటిగజ్జెలు మోగించుకొంటా, ఎన్నెలను కాళ్ళతో ఎగరజిమ్ముకుంటా, వెనక్కు తిరిగి చూడ కుండా పోతావుండాది కల్లేటమ్మ. మిట్టల్ని ఎగదొక్కతా వుండాది. పల్లాన్ని దిగదొక్కతా వుండాది. గుండ్ల మింద నుండి దాటుకొంటా వుండాది. పొదలను నలగదొక్కతావుండాది. ఆగమేఘాల మింద నడస్తా వుండాది. పగిడిదొరకు అందకుండా పోతావుండాది కల్లేటమ్మ. ఒగ మలుపు తిరిగి మెరుపు మెరిసి నంతలో మాయమైపొయింది.

ఆ చీకట్లో అడివిలో ఎట్లా పోవాలో, ఏం చేయాలో దిక్కు తెలీలేదు పగిడిదొరకు. “నన్ను



ఏమార్చి మాయమైపోతిందా! తెల్లవారినాక ఈ దావనే తిరిగొస్తింది గదా, లంజను ఇక్కడ్నే నరికి పూడ్చిపెడతాను.” మొనునులో కసిగా అనుకున్నేడు.

వొగ చెట్టెక్కి కూర్చున్నాడు పగిడిదొర. గాలి నల్లంగా వీస్తావుండాది. నడిసి నడిసీ అలసిపోయి వుండడంతో నిద్దర ఎప్పుడొచ్చి వాలిందో తెలీదు. వొళ్ళు మరిసి నిద్దరపొయినాడు. పటమెగిరింది. గలగలా గజ్జెల మోత వినిపించింది. పగిడిదొర వులిక్కిపడి లేసి చూసినాడు. గుట్టదిగి వస్తావుండాది కల్లేటమ్మ. నరనరా మాను దిగొచ్చి చీకిపొదలో దాగినాడు. పొద కాడికి వచ్చింది కల్లేటమ్మ. పొంచిన పులిమాదిర్తో మిందకు దూకినాడు. వడిసి జుట్టు పట్టుకొన్నేడు.

వేట కొడవలి పైకెత్తి ‘కోబలి కోబలి’- ఒక్క వేటుకు తల నరికినాడు.

మొండెం నుండి జివ్వున నెత్తురు ఎగజిమ్మింది. పగిడిదొర చేతిలో కల్లేటమ్మ తల నెత్తురు వొడగతా వుండాది. మానాన్ని, నండ్లను పరపరా కోసి కల్లేటమ్మ నోట్లో దురిగినాడు. అప్పటికి పగిడిదొర కసి తీరింది. రెండుసార్లు నోరు తెరిసి కండ్లలల్లో పాణం వొదిలింది కల్లేటమ్మ. కుంటడు నేల నల్లగా నెత్తురు మడుగుకట్టింది. గుంతతోడి మొండాన్ని, తలను పూడ్చిపెట్టి, చేతులకు అంటుకొన్నె మన్ను ఇదిలించుకోని పాళేనికి యలబారిపొయినాడు పగిడిదొర. తెల్లారింది. కల్లేటమ్మ మిండడితో లేసిపొయిందని ఆ రాజ్జమంతా గుప్పుమనింది.

కొంత కాలానికి కల్లేటమ్మను పూడ్చిపెట్టిన తావన ఎదురు మొలకలు మొలిసి మోసులేసినాయి. చూస్తా వుండగానే గెనుపు లేసుకుంటా నరసరా పెరిగి నాయి. ఏడెకరాల నేలంతా ఎదురుగుమి చిక్కంగా అల్లుకొనింది. గాలి వాటానికి ఊగతా ‘కిర్రుకిర్రనీ’ గొంతెత్తి ఎవురినో పిలస్తా వున్నింది. చెంచుదొర కొడుకు బెట్టుడుతలను కొట్టేదానికి అడివికి పొయినాడు. ఆ పొద్దు ఒగ ఉడత కూడా కంట్లో పడలేదు. మిట్టమద్దేన్నం అయింది. ఎండ నిప్పులు చెరగతావుండాది. ఎండకు గొడుకు పట్టినట్టుండాది ఎదురుగుమి. ఆ నీడన పైగుడ్డ పరిసి పడుకొన్నేడు. వున్నెట్టుండి పిలినట్టనిపిస్తే ఉలిక్కిపడి లేసి చుట్టు చూసినాడు. ఎవురూ లేరు. ఎదురుపొద ‘కిర్రుకిర్రని’ గాలికి ఊగతావుండాది. వొళ్ళు జల్లుమనింది. పైగుడ్డ ఇదిలించి పైకి లేసినాడు. పొద్దు వాలడంతో ఎండ గూడ తగ్గింది. వొట్టి చెయ్యి లావు ఎదురు బొంగును విరుచుకుని గూడేనికి యలబారినాడు.

ఆ ఎదురు బొంగును ఎండబెట్టినాడు. వళ్ళంతా బొక్కలు కాల్చినాడు. ఒగ రోజు గొడ్లను మేపతా కొమ్మ మింద కూచ్చోని పెదాలకు ఆనించి ఊదినాడు. పిల్లనగట్టె పాణం పోసుకునింది. అడివంతా పలవరించింది. చెట్లు గలగలా వూగినాయి. నెమళ్ళు పురివిప్పి ఆడినాయి. గొడ్లు మేయడం మరిసి మొరలెత్తి పిల్లనగట్టె పాటను ఆలకిస్తా వుండాయి. ఎక్కడ నుంచో మోడాలు వచ్చి వాలినాయి. గాలెమ్మ నల్లంగా రెక్కలు ఆడించింది. పలపలా చినుకులు రాలినాయి. వొళ్ళు మరిసి పిల్లన గట్టెను ఊదతానే వుండాడు. వాన ఇంగా ఇంగా పెవలమైంది. పాట వానలో తడిసి పుట్టమన్నులా పలవరించింది. గలగలా గజ్జెలు మోగించుకుంటా కల్లేటమ్మ పాణం పోసుకునింది.

ఆ పొద్దుటి నుంచి కల్లేటమ్మ తన జాడింటి పచ్చని వరి మళ్ళను, ఆకుతోటలను, పూలతోటలను పూసింది, కాసింది, పండింది. జింకలు, పులులు, ఏనుగులు, ఎనుపోతులు, దుప్పులు, కనుతులు, కాకులు, గద్దలు, గువ్వలు, గోరువంకలు, చిలకలు, కోకిలలు కల్లేటమ్మను గొంతు తడుపుకొనేటివి. చేపలు, నత్తగవ్వలు, నీరుగుట్టి పాములు, వానపాములు, పాసిపురుగులు, ఎండ్రకాయలు, కంటికి కనిపించని జీవరాసులతో కూడిన సమస్త ప్రపంచం కల్లేటమ్మ కడుపులో పుట్టిపెరిగి కండ్లు మూస్తావుంటింది- అని చెంచవ్వ కతను సగంలో ఆపింది.

నడిజాము దాటింది. పిలకాయలు కత ఇంటా ఇంటానే నిద్దట్లోకి జారుకొన్నేరు. ఆడంగులు బిడ్డల్ని నంకనేసుకొని పైకి లేసినారు. చింతమొద్దులు కాలి పొయినాయి. మంట మెల్లిమెల్లింగా అనిగిపొయింది. కొలుసు పూర్తయింది. చెంచుమిట్ట సద్దుమనిగింది.

పద్దేసి నాకు బయట మంచమేసినాడు. వాడు, వాడి

పెళ్ళాం, పిలకాయలు గుడిసెలో పడుకొన్నేరు. చెంచవ్వ అరుగు మింద ముడుసుకొని పొనుకొనింది. గాలికి గండదీపవు కుండ నా కండ్లలల్లో ఏలాడతావుండాది.

గుండంలో నిప్పులు కణకణా రగలతావుండాయి.

పిలకాయలు నిద్దరపోవడంతో చెంచవ్వ సగంలో కతను చెప్పడం ఆపింది. మిగిలిన కతను ఆయవ్వ గొంతెత్తుకోని నేను చెప్తాను. "మద్దిలో పుడింగి మాదిర్తో నువ్వెందుకు వచ్చినావు? నీకు ఈ కతకు సమందం ఏమి" అని మీరు నన్ను అడగొచ్చు. నేను కల్లేటమ్మ కొడుకును. నా పేరు పెదబ్బ. కతను మల్లా మాయమ్మ దగ్గర నుంచి ఎత్తుకుంటాను.

* * *


మాయమ్మ పేరు కల్లేటి. అందరి మాదిరి కాకుండా మాయమ్మ గుర్రం తలతో పుట్టింది. మా నాయనను పెండ్లి చేసుకోని మా గోపినోళ్ళ ఇంట మెట్టింది. తెల్లవారుజామున నాలుగు గంటలకు ముహూర్తం. వాళ్ళు తెలీకుండా నిద్రపోతావుండే అలిగి అమ్మగారింటి యలబారిపొయ్యేది. మా తమ్ముడు పుట్టినప్పుడు విడాకులు తీసుకొనేదానికి కోర్టుకు గూడా పోయినారు. మా చెల్లెలు పుట్టినాక గొడవలు సద్దుమనిగినాయి. మాయమ్మ చీటికి మాటికి అలిగి అమ్మగారింటికి పోవడం మానుకునింది.

మాయమ్మ బలే కష్టజీవి. పుట్టినింట ఎన్నుమింద గువ్వ మాదిర్తో పెరిగింది. మా ఇంట అడుగుపెట్టి నాక కాడెను బుజానేసుకొని ఎద్దుమాదిర్తో కష్టపడింది. కాపరానికి వచ్చినప్పుడు సేద్దిం పనులు ఏమి రావు. దంచడం, ఇసరడం, నాట్లెయ్యడం, కలుపులు తియ్యడం ఒగటొకటిగా నేర్చుకునింది. మాయమ్మ కోగిల కూసినట్టు పాటలు పాడేది. గడ్డిపెరికి మాయమ్మ చేత్తో వూరిమిండి చేసినా కమ్మగా వుండేది. కోడి కూసే జాము కాడ గూడపడితే, పొద్దు రెండు బారులు ఎక్కేవరకు మా నాయనతో పాటు గూడ వేసేది. మగ పని, ఆడ పని అని తేడా లేకుండా పొద్దు మొలిసినప్పట్నుంచి, చిగురిస్తా రాలిపోతావుంటాయి.

తీరిక దొరికినప్పుడు మాయమ్మ, కల్లేటివంక రాగిమాను కింద కూర్చోని అరువులు చేసుకొనే టోళ్ళు, వాళ్ళు గుడగుడా నీటి శెబ్దాలు చేసుకుంటా మాట్లాడుకొనేటోళ్ళు. మాయమ్మ నీటిని పాయలు పాయలుగా తీసి చిక్కు తీసేది. ఏ కష్టమొచ్చినా చెప్పుకొనేది. మాయమ్మ చేసే పనులన్నీ లోకానికి ఇచ్చిత్తరంగా వుండేవి. మాయమ్మ గుర్రం తల ఇంగా ఇచ్చిత్తరంగా వుండేది.

ఒగ రోజు మాయమ్మను అడిగినాను. "అమా నువ్వు గుర్రం తలతో ఎందుకు పుట్టినావు" అని.

"ఏమో నాగ్గూడా ఏం తెలును? పుట్టి బుద్దెరిగి నాకనే తెలిసింది నాకు వుండేది గుర్రం తలని. ఈ తలవల్ల పది మందిలో తిరగలేకపొయ్యేదాన్ని. చిన్నప్పుడు పిలకాయలంతా 'గుర్రం గుర్రం' అని ఎక్కిరించేటోళ్ళు. నేను సకిలిస్తే నవ్వేటోళ్ళు. అట్లా పూర్తిగా గుర్రం కాకుండా, ఇట్లా మనిషిగా కాకుండా



మాయమ్మను లేపి నీళ్ళు పోసి, పెళ్ళి కూతుర్ని చేసి పందిట్లో పీటల మింద కూర్చోపెడితే తూలి తూలి పోతావున్నింది. నిద్దపోతానే మా నాయన చేత తాళిబొట్టు కట్టించుకొనింది. సరే లేడికి లేచిందే పరుగన్నట్టు ఆ రాత్తిరికే శోబనానికి ముగుర్తం పెట్టేసినారు. మా నాయనేమో పందెం కోడి మాదిర్తో 'కొట కొటా' కొటారిస్తావుండాడు. మాయమ్మకు రెండు రాత్తురులుగా నిద్దర లేదు. మా నాయన గోసిపాత ఇప్పినాడు. మాయమ్మకు ఏమీ తెలీదు. బిత్తరపొయింది. మా నాయన మొరుటుగా బలవంతం చేసినాడు. మాయమ్మ ఒప్పుకోలేదు. పట్టుకోని కొట్టినాడు.

మాయమ్మ భీతితో అరిసింది. గుక్కపట్టి ఏడిసింది. మా నాయనను చెడమడా తిట్టినాడు మా కొండ తాత. మెడ పట్టి ఈదిలోకి గెంటినాడు. మా నాయన మొండోడు గదా. నిట్టాడును వదలకుండా మూడు దినాలు మొండికేసి నిలబడినాడు. పెద్ద మనుషులు మద్దిస్తం చేసి మాయమ్మను కాపారానికి పంపించినారు. మాయమ్మ అడుగుపెట్టిన వేళావిశేషం మంచిది. మా ఇంట్లో సిరులు పొంగినాయి. కారు సేద్దిం చేసుకొనే మా నాయన సొంత సెద్దిగాడైనాడు. మా నాయన గోసిపాత ఇప్పిన వేళావిశేషం మంచిది. నేను పుట్టినాను.

మాయమ్మకు, మా నాయనకు మద్దెన పచ్చగడ్డి ఏస్తే బగ్గుమనేది. గొడవ లేందే పొద్దు మొలిసేది, పొద్దు గూకేది గాదు. చీటికి మాటికి మాయమ్మ పొద్దు గూకేంతవరకు సేద్దిం పనులు, ఇంటి పనులతో తీరిక లేకుండావుండేది.

ఎప్పుడన్నా, మా కొండ తాతో, మా కొండవ్వో వచ్చి, "నాలుగు దినాలు కొండ మింద వుండి పోగూడదా" అని పిలిస్తే-

"ఇప్పుడు నాకు యారగడానికి గూడా తీరిక లేదు. నేను కొండకొచ్చి నాలుగు దినాలు వుండినానంటే, ఈడ సేద్దిం నాలుగు దావలు అవుతుంది" అనేది.

రాను రాను మాయమ్మ అమ్మగారిల్లు అనేమాట మరిచిపొయింది.

కల్లేటి వంక గెడ్డన రాగిమాను ఒగటి వుండేది. అది ఏ కాలంనాటిదో నరమాను. ఆ మాను చిలకలను పూసినట్టుండేది. ఆరు కాలాలు చిలకలతో కిలకిలాడతావుండేది. పురులు తిరిగిన వూడల్ని దింపి పొడుగ్గా గడ్డాము పెంచుకొనుండేది. కండ్లు మూసుకోని తపస్సు చేసుకొంటా వుండేది. మా చెంగయ్య తాతతో పాటు (మాగుడ్డెవ్వ మొగుడు) గొంతెత్తి బెమ్మంగారి తత్వాలు పాడేది. ఆ రాగిమాను తొర్రలో సూరి చెంద్రులన్ను, చుక్కలను దాచిపెడుతుంది మాయమ్మ. పొద్దున్నే లేసి తూరుపు కొమ్మకు సూరిడ్ని ఏలాడకడితింది. పొద్దు గూకతానే తీసి తొర్రలో పెట్టి చెందమామను పడమటి కొమ్మకు ఏలాడ కడితింది. ఎంతో వోపిగ్గా ఆకులకు చుక్కలను మెత్తిస్తుంది. రాగిమాను కొమ్మలకు పొగులు రాత్తిరి పుట్టినాను" అని చెప్పింది.

"అట్లయితే నీకు గుర్రం తల పొయ్యే మార్గమే లేదా" అని అడిగినాను.

"ఎందుకు లేదు, వుండాది. నా మొనుసులో ఇత్తనం ఒగటి వుండాది. దాన్ని నెత్తంతో తాకితే అది చిగురిస్తాది. పువ్వు పూస్తాది. ఆ పువ్వును నా తలలో పెడితే నేను గుర్రమైపోతాను" అని చెప్పింది.

"అట్లయితే మా నాయన ఆ ఇత్తనాన్ని నెత్తంతో ఎప్పుడూ తాకలేదామ్మా?"

"లేదు" అనింది అదోమాదిరి దిగులుగా. మల్లెప్పుడు మాయమ్మను గుర్రం తల గురించి అడగలేదు.

* * *

ఇప్పుడు మీకు మాయమ్మ ప్రేమ కత చెప్తాను. మాయమ్మ కొండప్ప నాయుడి ప్రేమలో పడింది. ఆయన మాకు దూరపు సుట్టం. మాసంతోపు బడికి టీచరుగా వచ్చినాడు. ఆయనంటే మాయమ్మకు శానా ఇష్టంగా వున్నింది. కల్లేటి వంక గెడ్డన రాగి చెట్టు కింద కలుసుకొనేటోళ్ళు. మాయమ్మతోపాటు చుక్కల్ని ఆకులకు మెత్తించేటోడు. చెందమామను పడమటి కొమ్మకు తగిలించి ఆ ఎన్నెట్లో ఇద్దరు వాళ్ళు మరిచే టోళ్ళు. ఆయనతో సావాసం చేసినాక మాయమ్మ ఎప్పుడూ లేనంత సంతోషంగా వున్నింది. అంతకు ముందు దిగులుతో గూడుకట్టుకొనుండేది. ఆ గూడును పగలకొట్టుకుని సీతాకోక చిలకలా రెపరెపలాడింది.

ఒగ రోజు ఎన్నెట్లో కలుసుకున్నారు. కొమ్మకు ఎలాడతావుండాది చెందమామ. ఆకులకు చుక్కలు


**కల్లేటమ్మ మాయమ్మ చేతిని పట్టుకుని నీళ్ళలోకి తీసుకొని పోయింది. మాయమ్మ నీళ్ళలో బుడుంగుమని మునగతానే గులకరాళ్ళుగా రాలిపోయింది. రాయిరాయిగా కదలతా కల్లేటమ్మ కడుపులో నల్లంగా ముడుక్కొనింది.**

బతకలేను" అనింది.

ఆ మాటకు వాళ్ళంతా పురుగు పాకినట్టయింది. వాళ్ళ నాయన మింద కోపంతో శ్యామలకు కడుపు చేయాలనుకుంటిని. నేనెంత మోసగాడ్ని. తోడుగా శ్యామల లేకపోతే ఏమైపోదునో? నా బతుకులో ఎన్నెల కురిపించింది. సిగ్గుతో కుంగిపొయినాను.

వస్తానని చెప్పి, తనివితీరా ముద్దు పెట్టుకుని రైలు పట్టాల మింద పరిగెత్తుకుంటా పొయింది శ్యామల. దిగులుపడిపొయ్యి రైలుపట్టాల మింద కూర్చున్నాను.

*  *  *



మాయమ్మకు బతుకు మింద రోత వుట్టింది. ఎవురికి చెప్పకుండా రాగి మాను దెగ్గిరికి వచ్చింది. కల్లేటమ్మను పిలిసింది. ఆయమ్మ గలగలా గజ్జెలు మోగించుకుంటా వచ్చింది. జరిగిందంతా చెప్పి బొరోమని ఏడిసింది. వొళ్ళో పడుకోబెట్టుకుని మాయమ్మను వోదార్చింది కల్లేటమ్మ.

"కల్లేటమ్మా, నాకు ఈ బతుకు మింద రోత వుట్టింది. నేను ఇంగా ఎప్పటికి గుర్రాన్ని కాను. నన్ను నీలో కలుపుకో. నా కడుపులో రగిలే మంటను చల్లార్చు" అని కల్లేటమ్మను అడిగింది.

కల్లేటమ్మ మాయమ్మ చేతిని పట్టుకుని నీళ్ళల్లోకి తీసుకొని పొయింది.

మాయమ్మ బుడుంగుమని మునగతానే గులకరాళ్ళుగా రాలిపొయింది. రాయిరాయిగా కదలతా కల్లేటమ్మ కడుపులో నల్లంగా ముడుక్కొనింది.

ఎవురో వూత కట్టె పొడిసినట్టు అనిపిస్తే వులిక్కిపడి చూసినాను. చెంచవ్వ సీకట్లో నడుసు కొంటాపోతావుండాది. గబగబా పైకి లేసి ఆయవ్వ ఎనకనే నాలుగు అడుగులేసినాను. గూడేన్ని దాటి అడివి దావ మళ్ళింది. ఆయవ్వకు తెలీకుండా ఆడుగులో అడుగేస్తా వెంటపడినాను.

వూత కట్టె పొడుసుకొంటా ఎన్నెల మింద మెత్తగా అడుగులేస్తావుండాది. వెనక్కు మళ్ళి తిరిగి సూడకుండా పోతావుండాది. బళ్ళున తెల్లారేసరికి అడివిలోకి పొయినాము. గువ్వలు రెక్కలు విదులించుకోని కూతలేస్తావుండాయి. గాలి నల్లంగా వూలేస్తావుండాది. పొద్దుటి వాసనతో అడివి పలవరిస్తావుండాది. మిట్టెక్కతా ఆయవ్వకు అనుమానమొచ్చి తిరిగి చూసింది. గబుక్కున చెట్టు సాటుకు నక్కినాను. అడివంతా పారచూసింది. ఎవురో తనతో పాటు అడివిలో అడుగుపెట్టినారని ఆయవ్వ పసికట్టింది.

"ఎవురాడా" అని అరిసింది.

చెట్టు సాటు నుండి ముందుకొచ్చి నిలబడినాను.

"ఎవుడ్రా నువ్వు? నీకు ఎంత ధైర్నం రా నా అడివిలో అడుగుపెట్టేదానికి. మరేదగా వచ్చిన దావ పట్టుకోని పోతావా లేదా" అని గదమాయించింది. కంచు మోగినట్టు అడివంతా ఆయవ్వ గొంతు ఖంగున మోగింది.

"అవా, నేను వా. కల్లేటమ్మ కొడుకును" అన్నేను. ఆ మాటకు ఆయవ్వ జల్లున పులకరించింది. గబగబా మిట్ట దిగింది. నా దగ్గరకొచ్చి మొగంలో మొగం పెట్టి చూసింది.

"నిన్ను చూస్తావుంటే అమ్మను చూసినట్టుండాది" అని కండ్ల నీళ్ళ పెట్టుకొనింది.

"కల్లేటమ్మ ఎందుకు మాయమైపొయింది వా? ఇంగ రాదా" అని అడిగినాను.

ఒగ రాతి మింద కాలు మడిసి గొంతుకుచ్చొనింది. తల మింద చేతులు పెట్టుకోని కొంచేపు అదే పనిగా చూస్తా ఏం మాట్లాడలేదు. ఆయవ్వ కొంచేపు దుక్కంతో గూడు కట్టుకొనింది. బుజమింద చెయ్యేసి కదిలించినాను. నాకల్లా తలపైకెత్తి చూసింది.

ఆయవ్వ ఏడస్తావుండాది. దుక్కంతో గువ్వ మాదిర్తో వొణకతావుండాది. దెగ్గిరికి తీసుకొన్నేను.

ఆయవ్వ అడివివానన వేసింది. కండ్ల నీళ్ళు తుడుసుకోని పైకి లేసింది.

చెయ్యి పట్టుకోని మాయమ్మ మాయమైపొయిన రాళ్ళమడుగు దెగ్గిరికి తీసుకొనిపొయింది.

"ఒగనాటి పొద్దుటిపూట ఆ పాల కొండను తెంపుకోని ఎవురికి చెప్పకుండా యలబారి పొయింది. ఎక్కడికి పొయిందో, ఏమైపొయిందో! ఏ సుక్కల్లో దాగిందో, ఏ సూరిడిలో దాగిందో! అమ్మ ఆకరి అడుగు ఈ రాళ్ళమడుగు. గుట్టలు గుట్టలుగా పడుండే ఈ గులకరాళ్ళు అమ్మకు ఆనవాళ్ళు.

పొద్దునా, మాపటేల ఈడికి వస్తాను. అమ్మ పొయిన దిక్కుకు మల్లుకోని, 'ఓ కల్లేటమ్మా...! నాకల్లేటి... నా బిడ్డా!' అని దుక్కంగా గొంతెత్తి పిలస్తాను. అమ్మ వస్తిందేమోనని ఆశ కొడకా" అంటా వలవలా ఏడిసింది చెంచవ్వ. గులకరాళ్ళను చేతులతో తడిమినాను. అమ్మను తాకిన్నట్టు అనిపించింది.

"అమ్మ చెప్పినట్టే రోజు సూరిచెంద్రులను రాగిమాను కొమ్మలకు ఏలాడకడతావుండాను. ఆకులకు సుక్కల్ని ఎంతో వోపిగ్గా మెత్తిస్తాను" అని చెప్పింది చెంచవ్వ.

ఆయవ్వ నన్ను దెగ్గిరికి తీసుకొన్నేను.

"ఒగ రోజు ఏ వెదుర్ల కోనలోనో గలగలా మలుపు తిరగతా కనిపించేది. ఇంగొక రోజు పొన్న చెట్టు కింద నీటి గజ్జెలు కట్టుకొంటా కనిపించేది. రాత్రంతా రాళ్ళ మింద దరువేస్తా పాటపాడతావుండేది. పున్నమి రాత్తిరి గండదీపపు కుండల్ని పంపించేది. మా అడవుల్లో ఎన్నెల కురిపించేది" అని అమ్మ గెవనాలను నెమరేసుకొనింది.

"ఈ అడివిలో ఎక్కడుంటావు? వొంటిగా ఏం చేస్తుంటావ్వా" అని అడిగినాను.

"అద్దో, ఆడ కనిపించే నెలకోనలో పేటు కింద వుంటాను. మీ నాగరీకులు ఒకపక్క నుండి ఆకాసాన్ని, సూరి చెంద్రులను, సమస్త జీవరాసులను, వంకలను, వాగులను మాయం చేసుకొంటాపోతావుండారు. నేను అడివికి ఆపక్క నుండి సంజీవి పుల్లతో వాటిని బతికించు కొంటా వస్తావుండాను. కల్లేటమ్మను గూడా ఏదో ఒగ రోజు బతికించుకొంటాను. మీకు నా అడివిలో అడుగుపెట్టేదానికి అతికారం లేదు" అని చెప్పింది.

"వస్తానుండు" అని చెప్పి ఒగ పెద్ద మర్రి చెట్టు తొర్రలో దాచిపెట్టిన నీటిగజ్జెలను పట్టుకోని వచ్చింది.

"అడివిలో తిరగతావుంటే నాకు దొరికినాయి. అమ్మకు ఆనవాళ్ళుగా వీటిని వదిలేసిపొయింది. ఈ గజ్జెలను ఘల్లుఘల్లున మోగించి అమ్మను పలకరించేదాన్ని" అని నాకు ఇచ్చింది.

గజ్జెలను దోసిట్లోకి తీసుకొని ముద్దు పెట్టుకొన్నేను. చెవులకాడ పెట్టుకోని కుదిలించినాను. ఘల్లుఘల్లున మోగినాయి. చిన్నపిలగాడి మాదిర్తో కుశాలపడిపొయినాను.

"జీవాలన్నీ మేతకు యలబారే యాళైంది. నేను పోతాను కొడకా" అనింది.

"నువ్వు మాయమ్మంతా మంచిదానివి" అని ఆయవ్వను ముద్దుపెట్టుకొన్నేను.

వూత కట్టె పొడుసుకుంటా గునగునా యలబారిపొయింది చెంచవ్వ. కనుమరుగైపొయ్యే దాకా చూస్తావుండిపొయినాను.

చెంచవ్వ నాకు అపురూపమైన బహుమానాన్ని ఇచ్చింది. చిన్నపిలగాడిమాదిర్తో గజ్జెలను 'ఘల్లు ఘల్లున' మోగిస్తావుండాను. అడివి కూడా ఆ పక్క నుండి 'ఘల్లుఘల్లున' గజ్జెలు మోగిస్తావుండాది. ■